## మహారాష్ట్ర రాజ్య మాధ్యమిక మరియు మాధ్యమికోన్నత శిక్షణ మండలి, పుణె.

# తెలుగు (ద్వితీయ/తృతీయ భాష) (22)
# [Telugu (Second/Third Language) (22)]
## 10వ తరగతి (Std. X)

**Time : 3 Hours** **Max. Marks : 80**

## కృత్య పత్రిక – స్వరూపము
## (Format of Activity sheet)

### విభాగము I : గద్య భాగము (అవగాహన, వ్యాకరణము మరియు స్వీయవ్యక్తీకరణ)

Q.1 (A) పరిచిత గద్యము:

| | | |
|---|---|---|
| (అ) | అవగాహన కృత్యము : (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) గద్యము (100–120 పదముల వరకు) | – 2 మార్కులు |
| (ఇ) | అవగాహన కృత్యము: (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) | – 2 మార్కులు |
| (ఉ) | వ్యాకరణ కృత్యము (2 అంశములు, ఒక్కొక్క దానికి 1 మార్కు)/ శబ్దసంపత్తి కృత్యము (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) | – 2 మార్కులు |
| (ఋ) | స్వీయవ్యక్తీకరణ (8–10 వాక్యములు) | – 2 మార్కులు |
| | | మొత్తము – 8 మార్కులు |

(B) పరిచిత గద్యము:

| | | |
|---|---|---|
| (అ) | అవగాహన కృత్యము : (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) గద్యము (100–120 పదముల వరకు) | – 2 మార్కులు |
| (ఇ) | అవగాహన కృత్యము: (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) | – 2 మార్కులు |
| (ఉ) | వ్యాకరణ కృత్యము (2 అంశములు, ఒక్కొక్క దానికి 1 మార్కు)/ శబ్దసంపత్తి కృత్యము (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) | – 2 మార్కులు |
| (ఋ) | స్వీయవ్యక్తీకరణ (8–10 వాక్యములు) | – 2 మార్కులు |
| | | మొత్తము – 8 మార్కులు |

(C) అపరిచిత గద్యము:

(అ) అవగాహన కృత్యము: (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు)/ – 2 మార్కులు

అపరిచిత గద్యము (50–60 పదముల వరకు)

(ఇ) స్వీయవ్యక్తీకరణ : (6–8 వాక్యములు) – 2 మార్కులు

మొత్తము – 4 మార్కులు

## (విభాగము II : పద్య భాగము)

Q.2 (A) పరిచిత పద్యభాగము:

(అ) అవగాహన కృత్యము: (2 అంశములు, ఒక్కొక్క దానికి 1 మార్కు) – 2 మార్కులు

పద్యములు: (2 లేదా 3 పద్యాలు)

(ఇ) అవగాహన కృత్యము: (2 అంశములు, ఒక్కొక్క దానికి 1 మార్కు) – 2 మార్కులు

(ఉ) శబ్దసంపత్తి కృత్యము (2 అంశములు, ఒక్కొక్క దానికి 1 మార్కు) – 2 మార్కులు

(ఋ) సందేశము/భావార్థము/కావ్యసౌందర్యము/రసాస్వాదన – 2 మార్కులు

మొత్తము – 8 మార్కులు

(B) పరిచిత పద్యభాగము:

(అ) అవగాహన కృత్యము : (2 అంశములు, ఒక్కొక్క దానికి 1 మార్కు) – 2 మార్కులు

పద్యములు: (2 లేదా 3 పద్యాలు)

(ఇ) అవగాహన కృత్యము: (2 అంశములు, ఒక్కొక్క దానికి 1 మార్కు) – 2 మార్కులు

(ఉ) శబ్దసంపత్తి కృత్యము (2 అంశములు, ఒక్కొక్క దానికి 1 మార్కు) – 2 మార్కులు

(ఋ) సందేశము/భావార్థము/ కావ్యసౌందర్యము/రసాస్వాదన – 2 మార్కులు

మొత్తము – 8 మార్కులు

## (విభాగము III : ఉపవాచకము)

Q.3 పరిచిత గద్యము:

(అ) అవగాహన కృత్యము: (4 అంశములు, ఒక్కొక్క దానికి ½ మార్కు) – 2 మార్కులు

గద్యము: (80–120 పదముల వరకు)

(ఇ) స్వీయవ్యక్తీకరణ (6–8 వ్యాకములు) – 2 మార్కులు

మొత్తము – 4 మార్కులు

## (విభాగము IV : వ్యాకరణము)

Q.4 (అ) వాక్యరకములు (మూడింటిలో రెండింటికి) - 2 మార్కులు

(ఇ) భాషాభాగములు (మూడింటిలో రెండింటికి) - 2 మార్కులు

(ఉ) కాలములు (మూడింటిలో రెండింటికి) - 2 మార్కులు

(ఋ) సంధులు (మూడింటిలో రెండింటికి) - 2 మార్కులు

(ఎ) సమాసములు (మూడింటిలో రెండింటికి) - 2 మార్కులు

మొత్తము - 10 మార్కులు

## (విభాగము V : లేఖన నైపుణ్యాలు)

Q.5 (అ) లేఖ - 5 మార్కులు

(1) అనధికార లేఖ

**(లేదా)**

(2) అధికార లేఖ (80 - 100 పదాల వరకు) (Informal/Formal Letter wirting)

(ఇ) అంశాల ఆధారంగా కథ (80-100 పదములు) (story-writing based on points) - 5 మార్కులు

(ఉ) అపరిచిత గద్యము - 5 ప్రశ్నలు తయారుచేయడం (Unseen passage to make 5 Questions) - 5 మార్కులు

మొత్తము - 15 మార్కులు

Q.6 కింది వాటికి సూచనానుసారం రాయండి. - 3 x 5 =15 మార్కులు

(అ) నివేదిక (అంశాల ఆధారంగా) (80-100 పదముల వరకు) (Report writing based on points)

(ఇ) సామెత (రెండింటిలో ఒకదానికి వివరణ) (80-100 పదముల వరకు) (Explanation of proverb)

(ఉ) అంశాల ఆధారంగా ఉపన్యాసము (80-100 పదముల వరకు) (Speech based on points)

(ఋ) అంశాల ఆధారంగా వ్యాసము (80-100 పదముల వరకు) (Essay writing based on points)

(ఎ) సంక్షిప్తీకరణ: (Precis-wirting) (గద్య సారాంశమును మూడవ వంతునకు కుదించి రాయుట)

గమనిక: పై 6వ ప్రశ్నలో 5 కృత్యములను విద్యార్థులకు నేర్పవలయును కాని 'కృత్యపత్రక'లో ఏవేని మూడు కృత్యములను మాత్రమే ఇవ్వవలయును.

Prose - 20 Marks

Poetry - 16 Marks

Rapid Reading - 04 Marks

Grammar - 10 Marks

Writing skills - 30 Marks

Total - 80 Marks

# తెలుగు (ద్వితీయ/తృతీయ భాష) (22)
# [TELUGU (SECOND/THIRD LANGUAGE) (22)]
# 10వ తరగతి (Std. X)
# నమూనా కృత్యపత్రిక (Specimen Activity sheet)

**Time : 3 hours** **Max. Marks. 80**

## విభాగము I : గద్యభాగము (అవగాహన, వ్యాకరణము మరియు స్వీయవ్యక్తీకరణ)

Q.1 (A) కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలకు సరియైన సమాధానాన్ని గుర్తించి రాయండి: (2)

(1) ఏ కొండనయితే చంద్రయ్య రాళ్ళుగా కొడుతున్నాడో ఆ కొండ మీద ఉన్నది ________

(అ) ఆలయం (ఆ) దెయ్యం
(ఇ) దేవత (ఈ) జలపాతం

(2) జమిందారు వెళ్ళిపోయినా చంద్రయ్య అక్కడి నుండి కదలలేక పోవటానికి కారణం ________

(అ) నీరసం రావటం (ఆ) కోపం రావటం
(ఇ) చిరాకు కలగటం (ఈ) భవంతిని చూసి ఆశ్చర్యపోవడం

(3) జమిందారు పిలిస్తే చంద్రయ్య వెళ్ళింది ________

(అ) వాళ్ళింటికి (ఆ) బడికి
(ఇ) గుడికి (ఈ) పొలానికి

(4) రాళ్ళు కొట్టడం,... కొండలు కరగించడం,... ఎండలో నిలబడడం చంద్రయ్యకు ________

(అ) మంచిగా అనిపించింది (ఆ) తట్టుకోలేననిపించింది.
(ఇ) ఆనందం ఆనిపించింది (ఈ) తట్టుకోగలననిపించింది.

ఏ కొండనయితే రాళ్ళుగా చంద్రయ్య కొడుతున్నాడో ఆ కొండ మీద ఓ దేవత ఎప్పటి నుంచో ఉంటూ, అప్పుడప్పుడూ మనుషులకు కనిపిస్తూ, వాళ్ళు కష్టాల్లో ఉంటే వాటిని కడతేరుస్తోంది. డబ్బంటే డబ్బు, అధికారం అంటే అధికారం... ఏదంటే అది ఆ దేవత కటాక్షిస్తోంది. ఈ సంగతి చంద్రయ్య దగ్గర ప్రస్తావనకొచ్చినప్పుడల్లా.

''ఏమో మరి! నాకయితే ఇంతవరకు ఆ దేవత కనిపించలేదు. ఉందని మీరంటే ఒప్పుకోవాల్సి వస్తోంది'' అనేవాడు.

''దేనికయినా సమయం రావాలి! వస్తే నువ్వే ఒప్పుకుంటావు'' అంటే

''సరే! సమయం రానీ! అప్పుడు ఒప్పుకుంటాను'' అనేవాడు చంద్రయ్య. ఆ సమయం వచ్చింది. ఆ రోజు ఊరి జమిందారు పిలిస్తే వాళ్ళింటికి వెళ్ళాడు చంద్రయ్య. తన తండ్రి సమాధిని పునర్నిర్మించేందుకు మంచి రాళ్ళు కావాలని అడిగాడు జమిందారు.

''త్వరలోనే కొట్టి పెడతాను'' అన్నాడు చంద్రయ్య.

''సరే'' అని జమిందారు అక్కణ్ణించి వెళ్ళిపోయినా చంద్రయ్య మాత్రం అక్కణ్ణించి ఓ అడుగు కూడా ముందుకు కదలలేదు. కళ్ళు పెద్దవి చేసుకుని ఆశ్చర్యంగా ఆ భవంతిని చూస్తూ ఉండిపోయాడు. భవంతే కాదు, ఆ భవంతిలోని వస్తువులు కూడా చంద్రయ్యకి చెప్పలేనంత ఆశ్చర్యాన్ని కలిగించాయి. కలలో కూడా ఇలాంటివి తను చూడలేననుకున్నాడు చంద్రయ్య. మర్నాడు చేస్తోన్న పని చికాకు తెప్పించిందతనికి. రాళ్ళు కొట్టడం... కండలు కరిగించడం... ఎండలో నిలబడడం తట్టుకోలేననిపించింది.

(ఇ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి: (2)

(1) ఆ కొండపై దెయ్యం ఉండేది. ( )

(2) ఒక నాడు జమిందారు చంద్రయ్యను పిలిచాడు. ( )

(3) జమిందారు భవంతి చూసి చంద్రయ్యకి అసూయ కలిగింది. ( )

(4) తన తండ్రి సమాధిని పునర్నిర్మించేందుకు మంచి రాళ్ళు కావాలని అడిగాడు జమిందారు. ( )

(ఉ) కింది వాక్యాలలోని గీతలు గీయబడిన పదాలు ఏ వాక్యాంగములకు చెందినవో రాయండి. (2)

జమిందారు వాళ్ళింటికి <u>వెళ్ళాడు</u> <u>చంద్రయ్య</u>.

వెళ్ళాడు = [ ] చంద్రయ్య = [ ]

(ఋ) స్వీయవ్యక్తీకరణ: (2)

చంద్రయ్యలో కల్గిన అత్యాశపై మీ అభిప్రాయాన్ని రాయండి.

(B) కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) గ్రహణాలు చూడకూడదనుటకు గల ఏవైనా నాలుగు కారణాలు రాయండి. (2)

(1) ______________________________

(2) ______________________________

(3) ______________________________

(4) ______________________________

చెట్లను పెంచడం పర్యావరణ పరిరక్షణగా నేడు భావింపబడుతున్నది. చెట్లను పెంచడం వలన మానవజాతికి స్వచ్ఛమైన ప్రాణవాయువు అందుతుంది. చెట్లవల్ల విస్తారంగా వానలు కురుస్తాయని, చెట్లను నరికేయడం వలన వాతావరణ సమతుల్యత దెబ్బతిని మానవ జాతికి ముప్పు కలుగుతుందని సైన్సు చెప్తోంది. కనుక అలాంటి చెట్లను పూజించే సంప్రదాయంలో పర్యావరణ విజ్ఞానం అంతర్లీనంగా ఉంది.

మన పెద్దలు గ్రహణాన్ని నేరుగా చూడకూడదని అంటారు. ఈ భావన వెనుక కూడా సైన్సు ఇమిడి ఉంది. గ్రహణ సమయంలో అతినీలలోహిత కిరణాలు వెలువడతాయని, వాటివల్ల వాతావరణంలో మార్పులు వస్తాయని, కొందరికి అవి హాని కలిగిస్తాయని సైన్సు అంగీకరిస్తుంది. అలాగే గ్రహణ సమయంలో వెలువడే కిరణాలకు ఉన్న తీవ్రత వల్ల కంటికి హాని కలుగుతుంది. కనుక సూటిగా గ్రహణాన్ని చూడవద్దని శాస్త్రవేత్తలు చెప్తారు.

మంగళగిరి కొండలో అధిక వేడి ఉంటుంది. అందుకు కారణం ఆ కొండలో గంధకం ఎక్కువగా ఉండటమే. అది మండే స్వభావం కలిగినది. గంధకం వేడిని తగ్గించాలంటే దానికి ఐరన్‌ను జోడించాలని సైన్సు అంటుంది.

మంగళగిరి కొండలో మీద నరసింహస్వామి ఆలయం ఉంది. ఆయనకు బెల్లం పానకం ఇష్టమని భక్తులు విగ్రహం నోటిలో బిందెలతో పోస్తారు. బెల్లంలో ''ఐరన్'' గుణం ఉంది. ఆ ఐరన్‌తో కూడిన నీటిని పోసి గంధకాన్ని చల్లబరుస్తారు. ఇందులో సైన్సు సంప్రదాయ సమన్వయం కనిపిస్తుంది.

(ఇ) కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి: (2)

(1) ఐరన్‌తో కూడిన నీటిని పోసి ______________ చల్లబరుస్తారు.

(2) చెట్లను పెంచడం వలన మానవజాతికి స్వచ్ఛమైన ______________ అందుతుంది.

(3) గ్రహణ సమయంలో ______________ కిరణాలు వెలువడతాయి.

(4) సూటిగా గ్రహణాన్ని చూడవద్దని ______________ చెప్తారు.

(ఉ) కింది పదాలను వాటి సమానార్థకములతో జతపరచి రాయండి: (2)

| 'అ' | | 'ఆ' |
|---|---|---|
| (1) సమన్వయం | (__________) | (అ) లోపల |
| (2) అంతర్లీనంగా | (__________) | (ఆ) బయట |
| (3) హాని | (__________) | (ఇ) పొందు |
| (4) ముప్పు | (__________) | (ఈ) కీడు |
| | | (ఉ) ఆపద |

(ఋ) స్వీయవ్యక్తీకరణ: (2)

పర్యావరణ పరిరక్షణకు చెట్లను పెంచడం పై మీ అభిప్రాయాన్ని రాయండి.

(C) కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను కుండలీకరణములో ఇచ్చిన పదాలతో అర్థవంతంగా పూరించండి. (2)

(సుగుణం, దుర్గణం, క్షమార్పణ, గానాబజానా, పాటలు)

(1) విద్యార్థు లూరకుండ లేక ______________ ప్రారంభించారు.

(2) మీరు క్లాసుకు రానపుడు ______________ పాడక ఏడవమంటారా?

(3) తప్పు తనది కాదు గనక ______________ చెప్పుకోవలసిన అవసరం తనకు లేదన్నాడు పటేల్.

(4) అవసరమైనపుడు ఉపాధ్యాయులకు తోడ్పడే ______________ కూడ పటేల్‌లో ఉంది.

ఒక ఉపాధ్యాయుడు తరగతికి ప్రతిరోజు చాలా ఆలస్యంగా వచ్చేవాడు. అలా ఆయన వచ్చి, పట్టుమని రెండు వాక్యాలు చెప్పగానే గంటకొట్టేవారు. ఒకనాడాయన మామూలు ప్రకారం వేరొకరితో బాతాఖానీ చేస్తున్నాడు. విద్యార్థు లూరకుండలేక గానాబజానా ప్రారంభించారు. అది విని కంగారుగా ఆ ఉపాధ్యాయుడు తరగతికి వచ్చి వాళ్ళను చివాట్లు పెట్టాడు. "మీరు క్లాసుకు రానపుడు పాటలు పాడక ఏడవమంటారా?" అన్నాడు పటేల్. అందుకా ఉపాధ్యాయుడు మండిపడి అతణ్ణి తరగతి నుంచి వెళ్ళిపొమ్మన్నాడు. అతడు బైటికి వెళ్ళాడు. కానీ అతడు వెళ్ళడమే తడవుగా 'పాలో' మంటు మిగిలిన విద్యార్థులు కూడ అతని ననుసరించారు. రెండు, మూడు రోజులు గడిచాయి. కాని ఒక్క విద్యార్థి కూడ తరగతికి హాజరు కాలేదు. దానితో ఆ ఉపాధ్యాయునికి మతిపోయినంత పనయింది. ప్రధానోపాధ్యాయునికి ఫిర్యాదు చేశాడు. ఆయన పటేల్‌ను పిలిపించి ఉపాధ్యాయునికి క్షమార్పణ చెప్పుకొమ్మన్నారు. తప్పు తనది కాదు గనక క్షమార్పణ చెప్పుకోవలసిన అవసరం తనకు లేదన్నాడు పటేల్. ప్రధానోపాధ్యాయులు వాస్తవం తెలుసుకున్నారు. వ్యవహారం సర్దుబాటు చేశారు. ఆ ఉపాధ్యాయుడు కూడా అటు తర్వాత క్లాసులకు సమయానికి రావడం మొదలు పెట్టాడు.

కేవలం తిరుగుబాటు తత్వమేగాక అవసరమైనపుడు ఉపాధ్యాయులకు తోడ్పడే సుగుణం కూడ పటేల్‌లో ఉంది.

(ఇ) స్వీయస్పందన: (2)

మీకు నచ్చిన ఉపాధ్యాయుని గురించి మీ సొంత మాటలలో రాయండి.

## విభాగము II : పద్యభాగము (అవగాహన, శబ్ద సంపత్తి మరియు స్వీయస్పందన)

Q.2 (A) కింది పద్యములను చదివి, సూచనానుసారం రాయండి.

(అ) కింది ఖాళీలను కుండలీకరణంలో ఇచ్చిన పదాలతో అర్థవంతంగా పూరించండి: (2)
(సుయోధను, మనస్సు, వలచి)

(1) సంధి మీకైన తెఱంగునన్ ________________ నట్టుల చేయుడు.

(2) ఓట మొకింత యేనియు ________________ చిత్తము నందులేదు.

ఓట మొకింత యేనియు సుమోధును చిత్తము నందులేదు నీ
మాటలఁబోవునే దురభిమానము యెక్కుడు పూనుఁ గాక య
చ్చోటన సంగరంబులగు చొప్పులు పుట్టిన నైనఁ బాండవుల్
పోటున కిచ్చగింతురొకొ, పోదురొ కానలనుండ నచ్యుతా!

ఏ నిటు లంటి నావలన దింకను నీవును రాజుఁ దమ్ములుం
గా నుచితంబు సూచి మన కార్యము మీసుజనత్వముం జెడం
గా నొకభంగి సేయక తగం గురు వర్గముతోడి సంధి మీ
కైన తెఱంగునన్ వలచి నట్టుల చేయుఁడు నేర్పులేర్పడన్.

(ఇ) కింది వారి గురించి ద్రౌపది అన్న మాటలు: (2)

(1) సుమోధనుడు : ____________________________________________

(2) పాండవులు : ____________________________________________

(ఉ) కింది పదాలకు వ్యతిరేకార్థకములను రాయండి. (2)

(1) దురభిమానము x [ ] (2) ఓటమి x [ ]

(ఋ) స్వీయవ్యక్తీకరణ: (2)

సంధి పట్ల ద్రౌపదికున్న అభిప్రాయాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

(B) కింది పద్యములను చదివి, సూచనానుసారం రాయండి.

(అ) కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి. (2)

(1) మోటరు వాహనంబుల ________________ చేయుచు జీవితంబులన్.

(2) పంచబూతాత్మకంబునైన ________________ పర్యావరణ మయ్యెదారుణముగ.

మోటరు వాహనంబుల నమూల్యము చేయుచు జీవితంబులన్
నాటికి నాటి కాయువును నష్టముచేయుచునుంటి మానవా!
కాటికి కాళ్ళుచాచుకొని కాలుని పిల్చుటచోద్యమయ్యా! నీ
కేటికి బుద్ధిరాదు, ధరనేగతి రక్షణ నేడుసేయుదో!

ఇట్లు భూమి, జలము, వాయువెంతొ కలుషి
తంబగుచు పంచబూతాత్మకంబునైన
ధరణి పర్యావరణ మయ్యెదారుణముగ
జీవనధార దీని రక్షించుకొనుము

కలక యనెడు విషసర్పపు
బలదారుణ దంష్ట్రలందు పడి నలగుచు, కా
టుల నొందుచు, కుందుచు భీ
తిలుభూమాతకు ప్రశాంతి తేవలెనయ్యా!

(ఇ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి: (2)

(1) మోటరు వాహనాల కాలుష్యము వలన మనిషి ఆయువు పెరుగుతుంది. ( )

(2) భూమాత కాలుష్యం అనే విషసర్పం కోఱలలో పడి నలిగిపోతున్నది. ( )

(3) పర్యావరణాన్ని మనం సంరక్షించుకోవలసిన అవసరం లేదు. ( )

(4) పంచభూతములలో నీరు ఒకటి. ( )

(ఉ) కింది పదాలకు సమానార్థకములను రాయండి. (2)

(1) కాష్ఠము = ______ (2) కలక = ______

(ఋ) స్వీయ స్పందన: (2)

మోటరు వాహనాల కాలుష్యం పై మీ అభిప్రాయాన్ని సొంతమాటల్లో రాయండి.

## (విభాగము III : ఉపవాచకం)

Q.3 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి.

(అ) కింది అల్లిక (వెబ్)ను పూర్తి చేయండి. (2)



''పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది'' అన్న చందంగా సావిత్రీ బాయికి బాల్యంలోనే సమాజ సేవ, నాయకత్వ లక్షణాలు మెండుగా ఉండేవి. ఈ గుణాలే సావిత్రీ బాయి క్రాంతికారిణిగా ఎదగడానికి ఎంతో దోహదపడ్డాయి. తండ్రితో ఆడుకోవడం, తండ్రితోపాటు తగాదాలను పరిష్కరించడం, వంటింట్లో అమ్మకు సాయం చేయటం మొదలైన పనులతో ఎప్పుడూ క్షణం తీరిక లేకుండా ఉండేది. చిన్నప్పటి నుండి ఆమె ధైర్యంగా నిర్భయంగా ఉండేది. మహారాణి తారాబాయి, ఝాన్సీ లక్ష్మీబాయి, ఝలకారీ బాయిలా పోరాడే తత్వం, గాంభీర్యం, ధైర్యం, వీరత్వం ఈ గుణాలన్నీ కూడా ఆమెలో బాల్యం నుండే మెండుగా ఉండేవి. అందమైన సరోవరంలో విరిసిన కమలంలాగా ఆమె బాల్యం సుఖసంతోషాలతో, ముద్దుమురిపాలతో సాగుతున్నప్పటికి ప్రతి విషయాన్ని తెలుసుకోవాలన్న జిజ్ఞాస ఆమెలో ఉండేది. ఆమె సూక్ష్మగ్రాహి.

సావిత్రీ బాయి బాల్యం అందరి ఆడపిల్లల్లాగే నవ్వుతూ, ఆడుతూ, పాడుతూ గడిచింది. బాల్యదశనుండే ఆమె నిర్భయురాలిగా, ధైర్యవంతురాలిగా, తెలివైనదిగా ఎదుగుతూ వచ్చింది. ప్రమాదాలను ఎదుర్కోవడంలో ఆమె అమితానందాన్ని పొందేది. ఆటపాటల్లో, ఈత కొట్టడంలో ఆమె మంచి ప్రావీణ్యాన్ని సంపాదించింది. గుల్లేర్‌ని ఉపయోగించడంలో, రాళ్ళతో గురిచూసి పళ్ళను కొట్టడంలో ఆమె నిపుణురాలు అడవుల్లో అడవిపూలను, పశుపక్షులను చూడడం, వాటి పేర్లు తెలుసుకోవడం సావిత్రీ బాయి బాల్యంలో రోజువారి కార్యక్రమం.

(ఇ) స్వీయవ్యక్తీకరణ: (2)

''పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది''– అన్న విషయం సావిత్రీబాయికి ఎలా వర్తిస్తుందో రాయండి.

## (విభాగము IV : వ్యాకరణము)

Q.4 (అ) కింది వాక్యములలో <u>రెండు</u> ఏ వాక్యరకములకు చెందినవో గుర్తించి రాయండి. (2)

(1) అంతపెద్ద వీధిని ఎవరు ఊడ్చి శుభ్రం చేస్తారు? [ ]

(2) నాకు కావల్సింది ఏమంత గనుక! [ ]

(3) వరదలకు పంటలు కొట్టుకు పోయాయి. [ ]

(ఇ) కింది వాక్యములో గుర్తించిన పదాలు ఏ భాషాభాగములకు చెందినవో రాయండి (ఏ రెండింటికైనను). (2)

పట్టణాల్లో <u>పెద్ద పెద్ద</u> క్లబ్బులు వుంటాయని <u>నేను</u> <u>విన్నాను.</u>

పెద్ద పెద్ద = [ ] నేను = [ ] విన్నాను = [ ]

(ఉ) కింది వాక్యములు ఏ కాలమునకు చెందినవో గుర్తించి రాయండి. (ఏరెండింటికైనను) (2)

(1) నేను కనక జమిందారునవుతే బంగారు కంచంలో భోంచేస్తాను. [ ]

(2) ఎడారి ప్రాంతంలో చాలా సంవత్సరాలుగా వానలు పడలేదు. [ ]

(3) వర్షం కురువాలని జనం పాటలు పాడుతున్నారు. [ ]

(ఋ) కింది పదములలో <u>రెండింటికి</u> విడదీసి, సంధి పేర్లు రాయండి. (2)

| | | <u>విడదీసిరాయుట</u> | <u>సంధి పేరు</u> |
|---|---|---|---|
| (1) అమరేశ్వరుడు | : | ____________ | ____________ |
| (2) అచ్చోట | : | ____________ | ____________ |
| (3) అత్యాశ | : | ____________ | ____________ |

| | | | |
|---|---|---|---|
| (ఎ) | కింది పదములలో <u>రెండింటికి</u> విగ్రహ వాక్యములు రాసి, సమాసముల పేర్లు రాయండి. | | (2) |
| | | <u>విగ్రహ వాక్యం</u> | <u>సమాసం పేరు</u> |
| (1) | క్రోధానలము : | ________________ | ________________ |
| (2) | మధుర గానం : | ________________ | ________________ |
| (3) | వేప చెట్టు : | ________________ | ________________ |

## (విభాగము V : లేఖననైపుణ్యాలు)

Q.5 (అ) దిగువనీయబడిన ప్రధానాంశము ఆధారంగా లేఖ రాయండి. (5)

మీకు 10వ తరగతి పుస్తకములు అత్యవసరమైనవి.

(1) 10వ తరగతి పుస్తకములు కొనుటకు 1000 రూ॥లు డబ్బు పంపవలసినదిగా తండ్రికి లేఖ రాయండి.

**(లేదా)**

(2) 10వ తరగతి పాఠ్య పుస్తకములు వి.పి.పి. ద్వారా పంపవలసినదిగా నవనీత్ బుక్ డిపో, బర్డీ మెయిన్ రోడ్, నాగపూర్ వారికి లేఖ రాయండి.

(ఇ) దిగువనీయబడిన అంశాల ఆధారంగా కథను రాసి, నీతిని తెల్పండి: (5)

అడవిలో సింహం ______ ఎలుక ______ పొరపాటున ______ సింహం మీదికి ______ సింహం పట్టుకుంది ______ ఎలుక విడవమని ______ అవసరమైతే సాయం ______ సింహం విడిచిపెట్టింది ______ కొన్నాళ్ళకు సింహం ______ వేటగాని వల ______ ఎలుక వల తాళ్ళు కొరికి ______.

నీతి = ________________________________________________

(ఉ) కింది గద్యమును చదివి, ఐదు ప్రశ్నలు తయారు చేయండి. (5)

బెంగాల్ ప్రాంతంలోని బరాక్‌పూర్ సైనిక స్థావరంలో 1857 మార్చ్ 29న మంగల్‌పాండే అను సైనికుడు అంగ్ల అధికారిని తుపాకితో కాల్చి చంపాడు. వారు మంగల్ పాండేను ఉరి తీసారు. అందువల్ల తిరుగుబాటు ప్రారంభమయింది.

మంగల్‌పాండే బలిదానం భారతీయ సైనికులకు పోరాడే స్ఫూర్తిని కలిగించింది. మీరట్ సైనిక స్థావరంలో గల మొత్తం భారతీయ సైనికులు 1857 మే 10న తిరుగుబాటు చేసారు. వారు ఆంగ్ల అధికారుల ఆజ్ఞలను బహిరంగంగా దిక్కరించారు. మొఘల్ చక్రవర్తి బహదూర్‌షాను ఆంగ్లేయుల చెరనుండి విడిపించాలని సైనికులు ఢిల్లీకి వెళ్ళారు. ఢిల్లీకి వెళ్ళే మార్గంలో అక్కడక్కడ ఉన్న సైనిక స్థావరాల్లోని సైనికులు వారితో కలిశారు. వారు ఢిల్లీని స్వాధీనం చేసుకొన్నారు. భారత చక్రవర్తిగా బహదూర్‌షాను సింహాసనంపై కూర్చుండబెట్టారు.

తర్వాత సాయుధ పోరాట దావానలం ఉత్తర భారత దేశంలోని ఇతర ప్రాంతాల్లో విస్తరించింది. నానా సాహెబ్ పీష్వా, తాత్యాటోపే, ఝాన్సీ రాణి లక్ష్మీబాయి, అయోధ్య భేగం హజరత్ మహల్, బీహార్ జమీందార్ కువర్ సింగ్, మౌల్వి అహ్మదుల్లాలు తమ తమ ప్రాంతాల్లో జాతీయ తిరుగబాటుకు నాయకత్వం వహించారు.

దక్షిణ భారత దేశంలో కూడా తిరుగుబాటు జరిగింది. కజార్ సింగ్ నాయకత్వంలో ఖాందేశ్‌లో బిల్లులు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేశారు. ఔరంగాబాద్, కొల్హాపూర్, సాతారా, నాగపూర్ మొదలగు ప్రాంతాల్లో తిరుగుబాటు జరిగింది. 1857 తిరుగుబాటులో హిందువులు, ముస్లింలు ఐకమత్యంతో పోరాటం చేసారు. సామాన్య ప్రజానీకం, జాగీర్దారులు తిరుగుబాటుకు మద్దతునిచ్చారు.

ప్రశ్నలు: (1) ______________________________

(2) ______________________________

(3) ______________________________

(4) ______________________________

(5) ______________________________

Q.6 కింది వాటికి సూచనానుసారం రాయండి: (5)

(అ) దిగువనీయబడిన సామెతలలో ఒక దానిని 80-100 పదములలో వివరించండి.

(1) ''నవ్వు నాలుగు విధాల చేటు''

(2) ''ఐకమత్యమే మహాబలం''

(ఇ) దిగువనీయబడిన అంశాల ఆధారంగా 80-100 పదాలలో వ్యాసము రాయండి. (5)




(ఉ) కింది గద్యమును చదివి గద్యసారాంశమును మూడవవంతునకు కుదించి రాయండి. (5)

వరుసగా వెయిట్ లిఫ్టింగ్‌లో మూడు ప్రపంచ ఒలింపిక్స్‌లో పాల్గొన్న ప్రప్రథమ తెలుగువారు స్వర్గీయ దండమూడి రాజగోపాల్‌గారు. వీరు 13 అక్టోబరు 1916 సం॥లో కృష్ణ జిల్లా గండిగుంట గ్రామంలో జన్మించారు. చిన్నప్పటి నుండి వారి శరీరం దృఢంగా వుండేది. బాల్యం నుండే బల ప్రదర్శనలో ఉత్సాహం చూపేవారు. శిష్ట్లా సోమయాజుల వారి దగ్గర వ్యాయామ విద్యలను నేర్చుకొన్నారు. జాస్తి బాపయ్య చౌదరి, జి. పున్నయ్యగారల ప్రోత్సాహంతో వెయిట్ లిఫ్టింగ్ (బరువు లెత్తుట)లో అడుగు పెట్టారు. కొద్ది రోజులకే మంచి పేరు సంపాదించారు.

వీరు ప్రదర్శించిన బల ప్రదర్శనలలో ముఖ్యమైనవి కారు ఆపడం, ఇనుప గొలుసు త్రెంచడం, రెండెడ్లబండిని వీపు మీద పెట్టుకొని నడపడం మున్నగునవి. 1945 సం॥లో కలకత్తాలో జరిగిన ఆసియా శరీర సౌష్టవ పోటీలలో పాల్గొని ప్రథమ స్థానం పొందారు. బరువునెత్తు పోటీలలో కూడా బెంగాల్ రికార్డును అధిగమించారు. 1946 సం॥లో బెంగుళూరులో జరిగిన జాతీయ ఒలింపిక్స్‌లో మైసూరు జట్టులో పాల్గొని బంగారు పతకం సంపాదించారు. 21 ఫిబ్రవరి 1952 సం॥లో మద్రాసులో జరిగిన జాతీయ ఒలింపిక్స్‌లో ప్రప్రథమంగా పూర్వాంధ్ర జట్టును నడిపించారు. హెవీ వెయిట్ తరగతిలో 780 పౌండ్లు బరువును ఎత్తి, బంగారు పతకం పొందాడు. 1954 సం॥లో ఢిల్లీలో జరిగిన జాతీయ ఒలింపిక్స్‌లో పాల్గొని హెవీ వెయిట్ పోటీలో బంగారు పతకం సాధించడమే కాకుండా మూడు రికార్డులను స్థాపించారు. 1955 సం॥లో విజయవాడలో వ్యాయామ ప్రకృతి చికిత్సా కేంద్రం స్థాపించి, యువకులకు శిక్షణ యిప్పించడం ప్రారంభించారు. వరుసగా వెయిట్ లిఫ్టింగ్‌లో మూడు ఒలింపిక్స్‌లో పాల్గొన్న తెలుగువారు యిప్పటికీ వీరే!